
# హబామ్మన్నాధి చతుర్విధము

-చాడ రమణమూర్తి



**"మా**మయ్యా! ఉద్యోగం దొరికింది." అంటూ ఉరుముతున్న పిడుగులా ఊడి పడ్డాడు మా పట్టాభి రాముడు.

"ఆహా!... నిజంగానా...? ఏదిరా?" అంటూ ఆశ్చర్యపోతూ వాడి దగ్గర్నుంచి 'అపాయింట్ మెంట్ లెటర్' తీసుకుని చదివాను.

నిజమే! వాడికి ఉద్యోగం దొరికింది. వచ్చే 'ఫస్ట్' కల్లా జాయిన్ అవమని దాని సారాంశం. కానీ - వచ్చిన చిక్కల్లా... ఏమిటంటే.... అది మా ఊరికీ, ప్రాంతానికీ కూడ దూరం. ఆ మాటే వాడితో అన్నాను.

"ఏదో - కానీ మామయ్యా. ఎక్కడైతే నేం? - అది చిన్న ఊరు కాదు కదా! కలకత్తా మహా నగరం! బెంగెందుకూ?" అన్నాడు.

"బెంగ కాదు కానీ...." అర్థోక్తిలో అని - ఊరుకున్నాను.

వాడు మాత్రం మహా హుషారుగా ఉన్నాడు. అందులోనూ.... కలకత్తా లాంటి మహా నగరంలో ఉద్యోగం! తెగ మురిసిపోతున్నాడు. నోటితో.... "ల...లా....లల్లా..లలా...లలా" అంటూ విజిల్ వేసుకుంటూ బాత్ రూమ్ వైపు వెళ్లిపోయాడు.

చెప్పవేం? వాడికి ఉద్యోగం దొరికిందంటే - నాకూ ఆనందం గానే ఉంది. పాపం - ఎమ్.ఎస్.సి. ఫస్ట్ క్లాస్‌లో పాస యినా ఇంకా పై చదువులకు వెళ్లలేక పోయాడు.

మన ప్రాంతంలో ఉద్యోగం దొరకాలంటే.... వాడు - ఎ.సి, బి.సి, ఒ.సి, డి.సి.... ఇలా జడ్.సి.... వరకూ ఏ రిజర్వుడు కేటగిరీలోకీ రాడు కదా! కనీసం ఆడ పిల్లయినా బాగుండి పోయేది కదా! వాడు కనీసం ఏ మునిసిపాలిటీ చైర్ పర్సన్‌కి చుట్టమో - వారి పిల్లల క్లాస్ మేటో.... లేక వాళ్ల చుట్టాల పిల్లల 'బాయ్ ఫ్రండ్స్' కేటగిరి లోకైనా - రాడు కదా! వీడికి - వీడి 'జన్మ భూమి'లో సెంటు భూమి కాని, పైసా రాబడి కాని లేదు.

అక్కడ వీడి పేరు చెప్పినా... ఏ బర్త్ రిజిస్టర్ లోనూ ఉండదు. ఎలా ఉంటుంది? వీడు - వీడి మాతా మహుల ఇంట్లో 'అగ్రహారం'లో పుట్టాడు. అలాంటి వాడికి ఉద్యోగం - ఈ రోజుల్లో.... దొరకడం.... 'మిరకిల్' కదా!

కలకత్తాలో ఒక పెద్ద పేరున్న కంపెనీ వాళ్లు వీడ్ని 'ఇంటర్వ్యూ' చేశారు - కులం - గోత్రం, జాతకం - గీతకం.... రైటా... లెఫ్టా, ఏ రంగు జెండా ఇష్టం? తెలుపా..... ఎరుపా? ఇలాంటి వేవీ అడక్కుండా (పూర్ ఫెలోస్!) వీడి సర్టిఫికెట్లు వీడి కొచ్చిన సబ్జక్టూ, వాళ్లకి కావలసిన సబ్జక్టూ.... మాత్రమే ప్రశ్నించారట!

వాళ్లు కనీసం... ఫిజీ దీవు లెక్కడున్నాయి?... అంటార్కిటాకి ప్రెసిడెంటెవడు? పెనిసిల్వేనియాకి ప్రధాని లేక ప్రెసిడెంటా? తేలు తోకతోనే.... ఎందుకు కుడుతుంది? వాన పాములు ఎవరు తింటారు? ఏ దేశంలో ఆడవాళ్లు ముగ్గురు కన్న ఎక్కువ మంది పిల్లల్ని ఒకే కాన్పులో కన్నారు? ఇలాంటి జి.కె.

ప్రశ్నలు (బోకు ప్రశ్నలంటాడు మా 'జ్ఞాను') అడగకుండానే సెలెక్టు చేసేరట! వాడిలో ఏముందని.... వాళ్లకన్పించిందో?

పోనీ.... వంకాయ కూరను ఎన్ని రకాలుగా వండొచ్చు? లాంటి పనికొచ్చే ప్రశ్నలు వేసినా వాడి భవిష్యత్తుకు ఉపయోగపడేది!

సరే - ఇంకేముంది? మా వాడు ప్రయాణానికి కావలసిన 'మూటా - ముల్లె' కట్టూంటే, నేను వాడికి కావలసిన 'డబ్బూ - దస్కం' ఏర్పాటు చేశాను. స్టేషనుకు వెళ్లి; కలకత్తా మెయిలు ఎక్కించి - వీడ్కోలు చెప్తూ..... 'బెస్ట్ ఆఫ్ - లక్' అన్నాను. వెళ్లగానే ఉత్తరం వ్రాయమని మరీ - మరీ చెప్పాను.

వాడు వెళ్లాక స్టేషను నుంచి తిరిగి వస్తూంటే.... నా ఆలోచనలు.... వాడొక్కడూ ఆ మహా నగరంలో ఎలాగ ఉండగలడనే? వాడికి కలకత్తా క్రొత్త కాదు. నేను ఆ ప్రాంతాల్లో పని చేసినప్పుడు నాతో పాటు నాలుగైదుసార్లు కలకత్తా వచ్చాడు. కానీ అసలైనది - అక్కడ 'తిండి' సమస్యే! వాడికి 'వంట' రాదు. మన తిండి ఎక్కడో కాని దొరకదు. దొరికిన జాగాలు విసిరేసినట్లుంటాయి. అది కూడా మహా ప్రియం - అదే నా బెంగ!

మరో పది రోజులుకి వాడి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. ఉత్సాహంగానే వ్రాశాడు. వాడి కంపెనీ గురించీ, సహోద్యోగుల గురించీ వ్రాశాడు. వాళ్ల కంపెనీ ఊరికి దూరంగా - ప్రశాంతంగా ఉందిట! ఉత్తరం నిండా కంపెనీ పొగడ్తలే! ఆ కంపెనీ బెంగాల్ లోనే ఉన్నా - 'ఎర్ర జెండా మార్కు' వాతావరణం - వాళ్ల ఆఫీసులో లేదుట! ఎక్కువ మంది ఉత్తరాది వాళ్లేనట! స్థానికులు ఒకరిద్దరున్నా.... వాళ్లూ శాంతి కాముకు లేనట!

ఒక అరగంట మాత్రమే 'లంచ్ అవర్' ఇస్తారట. కంపెనీ ఆవరణలోనే - మంచి కేంటీన్ ఉందిట. అక్కడే సదుపాయంగా తక్కువ ధరకు... మంచి భోజనం, టిఫిన్లూ దొరుకుతాయిట! మన భోజనం లేకున్నా రొట్టెలూ, వాటితోపాటు సన్నటి రైస్ (అన్నం) కూడ దొరుకుతుందిట. తాను అందులోనే భోజనం చేస్తున్నట్లూ - ఇబ్బంది ఏమీ లేనట్లూ - వ్రాశాడు. వాడికి ఇబ్బంధి లేనందుకు సంతోషమే! - కానీ - క్రొత్త మోజులో అలా ఉందేమో? పాత బడితే - రోత పుడుతుంది! ఆ భోజనం జిహ్వాకి ఆవకాయ - గోంగూర పచ్చడి - లేకుండానూ, చారో - సాంబారో... లేకుండానూ.... ముద్ద ఎలాగ దిగుతుందో?

మరో పది రోజులు తింటే - వాడికే తెలిసొస్తుంది! జిహ్వా.... కళాయి పట్టి పోదూ? వచ్చే ఉత్తరంలో వాడి గోడు వ్రాస్తాడు. ఇలా ఊహించుకున్నాను వాడి గురించి.

మా వాడికి ఉద్యోగం దొరికిన వార్త మా వాళ్లలో దావానలం లాగ.... ఆడదాని నోట్లో రహస్యం లాగ.... వ్యాపించింది! ఇక చూడండి! నేను వెళ్లినా... కాఫీ నీళ్లు కూడ పొయ్యని మా బంధు వర్గం.... నా దగ్గరకు వస్తూ.... మా వాడి ఉద్యోగ వివరాలూ.... జీత - బత్తేలూ... కనుక్కుంటూ ఇదంతా నా మహిమేనంటూ వంది - మాగధులలాగ పొగడ నారంభించారు!

మరికొందరయితే - ఎలాగో నా ఎడ్రసు కనుక్కుని (బహుశా నాకు తెలియకుండా ఫాలో అయే వారేమో!) నేను మధ్యాహ్నం విశ్రాంతి తీసుకునే వేళకి ప్రత్యక్షం అయ్యేవారు. ఇక, తమ - తమ ఆడ పిల్లల అంద - చందాలూ, చదువు - సంధ్యలూ, గుణ - గణాలూ - ఏకరువు పెట్టి - నాకో మంచి 'ఇంప్రెషన్' కల్గించాలని తాపత్రయ పడేవారు. మరి కొందరు మా తాతల నాటి బంధుత్వాలూ - చిట్టా - ఆవర్జాలూ తిరగేసి, మాతో వియ్యం అనూచానంగా వస్తున్నట్లు సుత్తి కొట్టే వారు వీళ్లని వదిలించుకోవటం - బ్రహ్మ ప్రళయం - అయ్యేది! నాకు దీని వల్ల విశ్రాంతి లేకుండా పోయింది.


సరే - అది ఇలాగున్నా.... మరో కోణం నుంచి కూడా ఆలోచించ సాగాను. వాడికి పెళ్లి చేస్తేనో? అన్న ఆలోచన క్రమంగా నన్ను ఆక్రమించ సాగింది. వాడా... కలకత్తాలో.... ఒంటరిగా నానా అవస్థా.... పడటం! ఎన్నాళ్లు కేంటీన్‌లో భోజనం చేస్తాడు? వాడికీ వయసొచ్చింది. కానీ - పెళ్లి ప్రస్తావన తెస్తే.... "ఇప్పట్నుంచేనా? మామయ్యా!" అని వాడు కొట్టి పారేస్తాడు. అయినా ఈ పరిస్థితుల్లో.... చేసేయడమే శ్రేయస్కరం! ఇలా ఆలోచనలు నన్ను పురుగు దొల్చినట్లు దొల్చిసాగాయి!

నేను ఆలోచనలతో ఇలా సతమత మౌతుండగా వాడి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. నాలుగు పేజీలు వ్రాశాడు. మొదటి పేజీ యోగ క్షేమాలూ వగైరాలయినా, మిగతా మూడు పేజీలూ.... వాడి తిండి సమస్యే!

రోజూ ఉదయం టిఫిన్‌లో.... ఆ సింగడాలూ (సమోసాలు) పూరీలూ తినితిని విసుగొచ్చిందిట. రోజూ 'మెస్'లో భోజనం ఒకే రీతిగా అంటే - దాల్ - రోటీ, రైస్ - ఆలూ, గోబీ తర్కారీ' పాపడ్ ఖాజా నింబూ - ఆచార్' ఇలాగే ఉంటుంది తప్ప జిహ్వాకి చారూ - పులుసూ తగలటం లేదుట! నాలుక మీద రోమాలు మొలుస్తున్నాయిట! మద్రాసీ హోటలుకు పోదామంటే - దగ్గర్లో ఏవీ లేవుట - 'రీసెస్' అరగంటే కదా! విసుగొస్తూందిట. వారం రోజులు శలవు పెట్టి వస్తున్నట్లు రాశాడు.

అయిందా బాబుగారి మోజు! - అనుకున్నాను. అందుకే - "పెద్ద వాళ్ల మాట - పెరుగన్నం మూట' అన్నారు ఆ పెద్దలే! వాడు శలవు పెట్టి వస్తున్నందుకు నాకూ ఆనందంగా ఉంది.

ఇక నా ఆలోచనలకు కార్యరూపం ఇవ్వాలనుకున్నాను. ఇంతలో బజార్లో నాకు మా చిన్న నాటి స్నేహితుడు గోపాలం కన్పించాడు. వాడు నాకు దూరపు బంధువు కూడాను. మా మాటల మధ్యలో మా వాడిని గూర్చి - నా ఆలోచన చెప్పాను. వాడు "భేషుగ్గా ఉంది!" అన్నాడు.



"కానీ - సరైన సంబంధం కుదరొద్దూ?" అన్నాను సందేహంగా.

వాడు నవ్వుతూ - "నీకేం పిచ్చా? నీవు ఎలాగూ కట్నం పుచ్చుకోవు - 'కో' అంటే కోటి మంది పిల్లలు లైను కడతారు!" అన్నాడు.

"నిజమే ననుకో! కానీ రూపూ - రేఖా, వంశం - సాంప్రదాయం, చదువూ - సంధ్యా, గుణ - గణాలూ - చూడాలి కదా!" అన్నాను.

దానికి వాడు కొంత ఆలోచించి "నీకో సంబంధం చెప్తాను - కుటుంబం మంచిదే - పిల్ల తెలివైంది - చదువులో - బి.ఎస్.సి. పాసై కంప్యూటర్స్ చేస్తోంది. చెప్పమంటే వాళ్లకు కబురు చేస్తాను" అన్నాడు.

"మా వాడు త్వరలో శలవు మీద వస్తున్నాడు కదా - ఈలోగానే ఏదో సంబంధం చూడాలి" అన్నాను.

అలాగే అయింది. మా గోపాలం చెప్పిన సంబంధమే చూశాం. పిల్ల - తెల్లగా బొద్దుగా - తెల్లగులాబీ లాగ ఉంది. మా వాడు పిల్లను చూస్తూనే 'అయిస్' అయిపోయి 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చేశాడు. చదువూ సంధ్యా కూడ బాగుండటంతో - పెళ్లి నిశ్చయం అవటం - మరొక నెల రోజుల్లోనే ముహూర్తాలు ఉండటంతో - పెళ్లి కూడ జరిపించేశాను! ఇవన్నీ - చక - చక జరిగిపోయాయి! పిల్లకూ తగిన వయసు ఉండటంతో - కాపురానికొచ్చింది.

ఇంకేముంది? ఇద్దరూ జంటగా - నాకు 'టా - టా' చెప్పి కలకత్తా మెయిలు ఎక్కేశారు. వాళ్ల హడావుడి వాళ్లది!

❋ ❋ ❋

అలాగ నెల రోజులు గిర్రున తిరిగిపోయాయి. ఒక రోజు నేను నా రొటీన్‌గా భగవద్గీత చదువుతున్నాను.

పురుషోత్తమ ప్రాప్తి యోగంలో ఒక శ్లోకం చదువుతున్నాను.

"...అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం....

.... పచామ్యన్నం చతుర్విధమ్...."

ఈ శ్లోకం ప్రతి పదార్థ - తాత్పర్య - విశేషార్థాలతో చదువుతున్నాను - అన్ని శ్లోకాలూ అలాగే చదువుతున్నాను.... చతుర్విధాన్నము - భక్ష్య మనగా దంతములతో కొరికి తినునవి, భోజ్యమనగా - దంతములతో కాక నాలుకతో మాత్రమే తినెడి క్షీరాన్నాదులు, లేహ్యమనగా... చప్పరించెడి పచ్చడి మొదలగునవి, చోష్యం లేక పానీయములు - త్రాగునవి. ఇలాగ నాలుగు రకాల పదార్థములనూ జఠరాగ్ని రూపంలో తానే పచనం చేయిస్తున్నాడట - ఆపరమాత్మ! ఇదంతా ఆ సర్వేశ్వర భావనే - అదే దాని విశేషార్థం. ఇలా చదువుతూండగా... ఇంతలో పోస్ట్ అనే కేక వినవచ్చింది. మా వాడి వద్ద నుంచే ఆ ఉత్తరం. దసరాలు దగ్గర్లోనే వస్తున్నాయి - కాబట్టి నన్ను వెంటనే బయలుదేరి రమ్మనీ - వచ్చి తమ తోనే ఉండి పొమ్మనీ - దాని సారాంశం.

కలకత్తాలో దుర్గా పూజలు నాకు క్రొత్త కాదు కదా! కానీ - మా వాడి క్రొత్త కాపురం - ముద్దూ - ముచ్చటా చూడాలి. వాడికి నేను వస్తున్నట్లు టెలిగ్రామైనా ఇవ్వకుండా మెయిలు ఎక్కేశాను.

❋ ❋ ❋

కలకత్తాలో వాడిచ్చిన ఎడ్రసు ప్రకారం ఇల్లు కనుక్కునేసరికి ఉదయం తొమ్మిదయింది ఆ రోజు ఆదివారం - వాడింట్లోనే ఉంటాడు. వాడిల్లు - కలకత్తాలో ఒక పాత లొకాలిటీలో మూడంతస్తుల పాత భవనం. మెట్లు పాకుడు పట్టి ఉన్నాయి. వాడిది మేడ మీద పోర్షను. ఇంటికి సున్నాలు వేసి ఎన్నాళ్లయిందో?

నేను ఇంట్లోకి వచ్చే సరికి - వాళ్లిద్దరికీ ఆశ్చర్యం వేసింది!

"అదేం అలాగ? టెలిగ్రాం అయినా ఇవ్వకుండా బయలుదేరేవు మామయ్యా? నేను స్టేషనుకు వచ్చే వాడిని గదా!" అని మావాడు చాలా విసుక్కున్నాడు.

నా రాకకు ఇద్దరూ చాలా సంతోషించారు.

ఇల్లు పురాతనమైంది కావటంతో - పై భాగమంతా పాకుడు పట్టి ఉంది. ఇంటి లోపలి భాగం బాగానే ఉన్నా - బాత్ రూమ్‌లూ - కొళాయీ పరిశుభ్రంగా లేవు. మావాడి కంపెనీకి కూడా దూరమే! అయినా డైరెక్టు బస్సు ఉండటంతో తీసుకున్నాడు ఆ ఇల్లు! మా వాడి భార్యకు ఆ ఇల్లు మొదట్లో నచ్చలేదుట! కానీ - "ఇక్కడ ఇళ్లు దొరకడమే కష్టం. ఈ ఇల్లయినా కష్టం మీద దొరికింది. అద్దె రెండు వేల అయిదు వందలు" అని చెప్పగానే మరి మాట్లాడలేదుట!

ఆ రోజు మా వాడు బజారుకెళ్లి నాలుగైదు రకాల కూరలు తెచ్చాడు. నేను వరండాలో కూర్చుని ఆ రోజు పేపరు చూడ సాగాను. మా వాడు వంటింట్లో భార్య ప్రక్కనే చేరి ఏవో సహాలిస్తున్నట్లున్నాడు. బహుశా సాయం కూడా చేస్తున్నాడు కాబోలు! కొత్త కాపురం - వాళ్ల ముద్దూ ముచ్చటా వాళ్లది! పానకంలో పుడక లాగ - వాళ్ల మధ్య నేనెందుకని - వరండా లోనే ఉండి పోయాను.

పన్నెండు గంటలయింది. "బాబాయి గారూ! అన్నం వడ్డించాను - కాళ్లు కడుక్కు రండి" అంది ఆ అమ్మాయి


వరండా దాటగానే - చిన్న గది. అదే డ్రాయింగ్ రూమ్ - కమ్ డైనింగ్ రూమ్ - కమ్ - బెడ్ రూమ్! అది దాటితే చిన్న వరండా. అదే కిచెన్‌ట! అక్కడే ఒక వార నీళ్లకు తూము. అక్కడే నీళ్ల వాడిక!

అందుచేత - ఆ గదిలోనే గోడ వారగా మా ఇద్దరికీ కంచాలు వేసింది కాళ్లూ చేతులూ కడుక్కుని కంచం ముందు కూర్చున్నాను.

కంచం ముందు నాలుగైదు వంటకాలు కన్పించాయి.

"ఏమిట్రా - ఇవన్నీ? నేనేం కొత్త చుట్టాన్నా?... ఈ విందులూ అవీ!" అన్నాను మా వాడితో.

మా వాడు నవ్వుతూ "అదేం లేదు మావయ్యా! మీ అమ్మాయి వంట రుచి చూద్దురు గాని - విందులు ఏమీ లేవు. అప్పడాలూ - వడియాలూ



"కానీ - సరైన సంబంధం కుదరొద్దూ?" అన్నాను సందేహంగా.

వాడు నవ్వుతూ - "నీకేం పిచ్చా? నీవు ఎలాగూ కట్నం పుచ్చుకోవు - 'కో' అంటే కోటి మంది పిల్లలు లైను కడతారు!" అన్నాడు.

"నిజమే ననుకో! కానీ రూపూ - రేఖా, వంశం - సాంప్రదాయం, చదువూ - సంధ్యా, గుణ - గణాలూ - చూడాలి కదా!" అన్నాను.

దానికి వాడు కొంత ఆలోచించి "నీకో సంబంధం చెప్తాను - కుటుంబం మంచిదే - పిల్ల తెలివైంది - చదువులో - బి.ఎస్.సి. పాసై కంప్యూటర్స్ చేస్తోంది. చెప్పమంటే వాళ్లకు కబురు చేస్తాను" అన్నాడు.

"మా వాడు త్వరలో శలవు మీద వస్తున్నాడు కదా - ఈలోగానే ఏదో సంబంధం చూడాలి" అన్నాను.

అలాగే అయింది. మా గోపాలం చెప్పిన సంబంధమే చూశాం. పిల్ల - తెల్లగా బొద్దుగా - తెల్లగులాబీ లాగ ఉంది. మా వాడు పిల్లను చూస్తూనే 'అయిస్' అయిపోయి 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చేశాడు. చదువూ సంధ్యా కూడ బాగుండటంతో - పెళ్లి నిశ్చయం అవటం - మరొక నెల రోజుల్లోనే ముహూర్తాలు ఉండటంతో - పెళ్లి కూడ జరిపించే శాను! ఇవన్నీ - చక - చక జరిగిపోయాయి! పిల్లకూ తగిన వయసు ఉండటంతో - కాపురానికొచ్చింది.

ఇంకేముంది? ఇద్దరూ జంటగా - నాకు 'టా - టా' చెప్పి కలకత్తా మెయిలు ఎక్కేశారు. వాళ్ల హడావుడి వాళ్లది!

* * *

అలాగ నెల రోజులు గిర్రున తిరిగిపోయాయి. ఒక రోజు నేను నా రొటీన్‌గా భగవద్గీత చదువుతున్నాను.

పురుషోత్తమ ప్రాప్తి యోగంలో ఒక శ్లోకం చదువుతున్నాను.

"...అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం....

.... పచామ్యన్నం చతుర్విధమ్...."

ఈ శ్లోకం ప్రతి పదార్థ - తాత్పర్య - విశేషార్థాలతో చదువుతున్నాను - అన్ని శ్లోకాలూ అలాగే చదువుతున్నాను.... చతుర్విధాన్నము - భక్ష్య మనగా దంతములతో కొరికి తినునవి, భోజ్యమనగా - దంతములతో కాక నాలుకతో మాత్రమే తినెడి క్షీరాన్నాదులు, లేహ్యమనగా... చప్పరించెడి పచ్చడి మొదలగునవి, చోష్యం లేక పానీయములు - త్రాగునవి. ఇలాగ నాలుగు రకాల పదార్థములనూ జఠరాగ్ని రూపంలో తానే పచనం చేయిస్తున్నాడట - ఆపరమాత్మ! ఇదంతా ఆ సర్వేశ్వర భావనే - అదే దాని విశేషార్థం. ఇలా చదువుతూండగా... ఇంతలో పోస్ట్ అనే కేక వినవచ్చింది. మా వాడి వద్ద నుంచే ఆ ఉత్తరం. దసరాలు దగ్గర్లోనే వస్తున్నాయి - కాబట్టి నన్ను వెంటనే బయలుదేరి రమ్మనీ - వచ్చి తమ తోనే ఉండి పొమ్మనీ - దాని సారాంశం.

కలకత్తాలో దుర్గా పూజలు నాకు క్రొత్త కాదు కదా! కానీ - మా వాడి క్రొత్త కాపురం - ముద్దూ - ముచ్చటా చూడాలి. వాడికి నేను వస్తున్నట్లు టెలిగ్రామైనా ఇవ్వకుండా మెయిలు ఎక్కేశాను.

* * *

కలకత్తాలో వాడిచ్చిన ఎడ్రసు ప్రకారం ఇల్లు కనుక్కునేసరికి ఉదయం తొమ్మిదయింది ఆ రోజు ఆదివారం - వాడింట్లోనే ఉంటాడు. వాడిల్లు - కలకత్తాలో ఒక పాత లొకాలిటీలో మూడంతస్తుల పాత భవనం. మెట్లు పాకుడు పట్టి ఉన్నాయి. వాడిది మేడ మీద పోర్షను. ఇంటికి సున్నాలు వేసి ఎన్నాళ్లయిందో?

నేను ఇంట్లోకి వచ్చే సరికి - వాళ్లిద్దరికీ ఆశ్చర్యం వేసింది!

"అదేం అలాగ? టెలిగ్రాం అయినా ఇవ్వకుండా బయలుదేరేవు మామయ్యా? నేను స్టేషనుకు వచ్చే వాడిని గదా!" అని మావాడు చాలా విసుక్కున్నాడు.

నా రాకకు ఇద్దరూ చాలా సంతోషించారు.

ఇల్లు పురాతనమైంది కావటంతో - పై భాగమంతా పాకుడు పట్టి ఉంది. ఇంటి లోపలి భాగం బాగానే ఉన్నా - బాత్ రూమ్‌లూ - కొళాయీ పరిశుభ్రంగా లేవు. మావాడి కంపెనీకి కూడా దూరమే! అయినా డైరెక్టు బస్సు ఉండటంతో తీసుకున్నాడు ఆ ఇల్లు! మా వాడి భార్యకు ఆ ఇల్లు మొదట్లో నచ్చలేదుట! కానీ - "ఇక్కడ ఇళ్లు దొరకడమే కష్టం. ఈ ఇల్లయినా కష్టం మీద దొరికింది. అద్దె రెండు వేల అయిదు వందలు" అని చెప్పగానే మరి మాట్లాడలేదుట!

ఆ రోజు మా వాడు బజారుకెళ్లి నాలుగైదు రకాల కూరలు తెచ్చాడు. నేను వరండాలో కూర్చుని ఆ రోజు పేపరు చూడ సాగాను. మా వాడు వంటింట్లో భార్య ప్రక్కనే చేరి ఏవో సహాలిస్తున్నట్లున్నాడు. బహుశా సాయం కూడా చేస్తున్నాడు కాబోలు! కొత్త కాపురం - వాళ్ల ముద్దూ ముచ్చటా వాళ్లది! పానకంలో పుడక లాగ - వాళ్ల మధ్య నేనెందుకని - వరండా లోనే ఉండి పోయాను.

పన్నెండు గంటలయింది. "బాబాయి గారూ! అన్నం వడ్డించాను - కాళ్లు కడుక్కు రండి" అంది ఆ అమ్మాయి


వరండా దాటగానే - చిన్న గది. అదే డ్రాయింగ్ రూమ్ - కమ్ డైనింగ్ రూమ్ - కమ్ - బెడ్ రూమ్! అది దాటితే చిన్న వరండా. అదే కిచెన్‌ట! అక్కడే ఒక వార నీళ్లకు తూము. అక్కడే నీళ్ల వాడిక!


అందుచేత - ఆ గదిలోనే గోడ వారగా మా ఇద్దరికీ కంచాలు వేసింది కాళ్లూ చేతులూ కడుక్కుని కంచం ముందు కూర్చున్నాను.

కంచం ముందు నాలుగైదు వంటకాలు కన్పించాయి.

"ఏమిట్రా - ఇవన్నీ? నేనేం కొత్త చుట్టాన్నా?... ఈ విందులూ అవీ!" అన్నాను మా వాడితో.

మా వాడు నవ్వుతూ "అదేం లేదు మావయ్యా! మీ అమ్మాయి వంట రుచి చూద్దురు గాని - విందులు ఏమీ లేవు. అప్పడాలూ - వడియాలూ





## అదీ సంగతి

నేను రాజమండ్రిలో టికెట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న కొత్త రోజులు అవి. ఇంకా రాజమండ్రిలో ఎక్కడేం ఉందో నాకు సరిగ్గా తెలీదు. ఒక రోజు సాయంత్రం ఓ వీధిలోంచి నడిచి వెళుతున్నాను. అంతే. నన్ను చూసి కొంతమంది భయపడి పారిపోతున్నారు. కొందరాడవాళ్ళు భయపడి తలుపులు మూసుకుంటున్నారు. నాకర్థం కాలేదు. మా ఫ్రెండ్స్ 'పడాల'ని అడిగాను ఏవిటిది? అని, అప్పుడర్థమైంది అది మెరక వీధి అని నన్నంతా పోలీసాఫీసరనుకున్నారని, అన్నాడు రంగనాథ్ గతం తలచుకుంటూ.

వేయించింది" అన్నాడు.

సరేనని భోజనానికి ఉపక్రమించాను. మొదటి కడి అన్నం - నోట్లో వేసుకుంటూనే.... నా పళ్ల క్రింద 'కటుక్కు'మంది! దంతం విరిగి నట్లయింది. చూసేసరికి - అది శనగ గింజంత రాయి! అది తీసేసి పప్పూ అన్నం మెల్లగా జాగ్రత్తగా నములుతూ తిన్నాను. అసలే కదులుతున్న దంతాలు! అవీ ఊడి పోతే ఈ పాటి తిండి కూడా ఉండదు!

తర్వాత, కూర - అన్నం - బంగాళా దుంప వేపుడు - చక్రాల్లా తరిగింది. ముక్కలు అన్నంలో అద్దుకుని నోట్లో పెట్టుకునే సరికి అయిదు రూపాయల బిళ్ల నమిలినట్లు 'పటక్ - పటక్' మంటూంది. పోనీ అని - అవి వదిలేసి - చారు కలుపుకుందామంటే - చింత పండు లేదట - చారు పెట్టలేదు! దగ్గర్లో ఎక్కడా చింతపండు దొరకదట! 'బడా బజారు' వరకూ పోవాలట! అసలు చారు లేందే నాకు అన్నమే దిగదు! - అయినా చేసేది లేక - కలుపుకుందికి వడియం తీశాను. అవి పేల వడియాలు. సహజంగా - తెల్లగా, గుల్లగా ఉండాలి. కానీ ఇవి రాగి రంగులో ఉన్నాయి నోట్లో వేసుకుని కొరక బోయే సరికి - నా దంతాలు కట - కట మన్నాయి తప్ప - వడియంలో చలనం లేదు! అవి - మావాడి అత్తగారు - అంటే ఆ అమ్మాయి తల్లి - తన కూతురు కోసం - స్పెషల్‌గా చేసి పంపిందిట! ఆ పిల్ల - తన తల్లి - పని మంతు రాలి తనం గురించి - గొప్పగా పొగుడుతూ చెప్పింది.

చచ్చినట్లు విన్నాను - కానీ - నాకు గొంతు గుటక పడందే? కడి - కడికీ మంచి నీళ్లు త్రాగుతూ మింగ సాగాను. అప్పడాలూ ఆ కోవలోవే! కాకపోతే అప్పడం సరిగా రెండు ముక్కలయి - మరి విరగనని భీష్మించుకుంది. ఇక చేసేది లేక పెరుగు తీశాను. అది మాత్రం గట్టిగా తోడుకుని బాగుంది. అది హోటలు నుంచి తెచ్చింది కనుక - స్వాధీనమయింది! దాంతో భోజనం చేసి - అయిందనిపించాను. ఆ రాత్రికి మావాడు - మార్వాడీ హోటల్లో చపాతీ - కూర తెచ్చాడు. పెరుగు ఉండనే ఉంది. రాత్రి భోజనం బాగానే జరిగిపోయింది.

ఆ మర్నాడు ఉదయం మావాడు వేగంగా కాలకృత్యాలు తీర్చుకుని భార్యకు - వంటింట్లో ఏవో సూచన లిచ్చి - కంపెనీకి వెళ్లిపోయాడు. ఇక వాడు రాత్రికే రావటం.

ఇంక మొహమాట పడితే లాభం లేదని - ఆ అమ్మాయికి.... అన్నం వండాలంటే - బియ్యంలో ఎన్ని నీళ్లు పోయాలో - కూర ఎంత వరకూ ఉడికించాలో - పోపు ఎంత చేయాలో.... ఇలాటి కొన్ని ప్రాథమిక సూచనలిచ్చి.... వరండాలోకి వెళ్లిపోయాను. వివేకానందుని జీవిత చరిత్ర చదవ సాగాను.

మధ్యాహ్నం పన్నెండయే సరికి - భోజనానికి పిలుపొచ్చింది. అన్నట్లు ఆ అమ్మాయి పేరు చెప్పలేదు కదూ! ఆమె పేరు 'సుకుమారి' వాళ్ల అమ్మ ముద్దుగా పెట్టుకుందిట - ఆ పేరు! మా వాడు మాత్రం ఆ పేరుకుదించి.... 'సుక్కూ - సుక్కూ' అని పిలుస్తాడు. ఇది వింటూంటే నాకు పాత హిందీ సినిమా పాట 'అయ్యయ్యా! య్యా..... సుక్కూ.... సుక్కూ....' అని కాబోలు.... జ్ఞాపకం వస్తుంది.

సరే - ఇక కంచం ముందు కూర్చుని అన్నం కలిపే సరికి ముని వేళ్లు అన్నంలోకి కూరుకుపోయి - చుర్రుర్రు.... మన్నాయి. వెంటనే వేళ్లు నోట్లో పెట్టుకున్నాను. అందుకే మన పెద్దలు అన్నం తినే ముందు చేతిలోకి నీళ్లు తీసుకుని జల్లి - పరిషించి ముని వేళ్లతో పై మెతుకులు మూడు - నాలుగు మెల్లగా తీసి అలా అయిదు సార్లు నోట్లో వేసుకోమన్నారు. సరే మంత్రం - సంగతి ఎలాగున్నా.... ఇలా వేళ్లుకాలే ప్రమాదం ఉండదు కదా! ఆహా! మన పెద్దలది ఎంత ముందాలోచన!

అది చల్లారేక - అన్నం తీద్దామంటే గంజి ఎక్కువగా ఉండటంతో పెరుగు బిళ్లలాగ... జారిపోయింది చేతులోంచి!

నా అవస్థ చూసి... ఆమె - సారీ! "కొంచెం ముద్దయినట్లుంది!" అంది తిరిగి "మీరు చెప్పినట్లే నీళ్లు పోశాను" అంది.

"హతోస్మి! ఇంక నేనేం అనగలను? మెతుకులకు - మెతుకులు గంజికి గంజి! ఎలా తినటం? ఇంత పెరుగు కలుపుకుని తిండి అయిందనిపించాను. నేను సూచనలివ్వటమే పొరపాటయింది!


ఆ రాత్రికి మాత్రం మావాడి చేత మార్వాడీ హోటలు నుంచి చపాతీ - కూర తెప్పించి - పెరుగుతో కాలక్షేపం చేశాను.

ఆ మర్నాడు ఉదయమే లేచి - కాలకృత్యాలు తీర్చుకుని 'బేలూరు' 'దక్షిణేశ్వరం' చూద్దామని వెళ్లాను. కలకత్తా వెళ్తే - ఆ రెండే నాకు బాగా నచ్చేవి. ఆ ప్రశాంత వాతావరణం - నాకెంతో ఇష్టం!

అవి చూసి - మధ్యాహ్నం రెండు గంటలకు ఇల్లు చేరాను. మావాడు ఉదయమే కంపెనీకి వెళ్లిపోయాడు.

## నో రాజీ

హీరో కృష్ణకీ, మహేష్‌బాబుకీ ఉన్న తేడా అదే. కృష్ణ తనని నమ్మకొని వచ్చిన నిర్మాతల కోసం... మొహమాటాలకుపోయి అమ్ముడుపోయాడు. చిన్నా పెద్దా నిర్మాతలందర్నీ ఆదరించి తను కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు చవిచూశాడు. ఇప్పటికీ కృష్ణగారు ఈ పాత్ర మీరు చెయాలండీ అంటే 'నో' అని చెప్పడం చేతగాలేదు. అయితే మహేష్‌బాబు విషయంలో మాత్రం అసలు మొహమాటానికి తావు లేకుండా పోయింది. 'కథ' నచ్చకపోతే ఎంత గొప్ప ప్రొడ్యూసరైనా నో... నో... అంటున్నాడు కెరీర్ విషయంలో 'నో.... రాజీ" అంటున్నాడు మహేష్.




ముఖం - కాళ్ళూ, చేతులూ కడుక్కుని 'భగవంతుణ్ని' మరో మారు స్మరించుకుని - 'సుక్కూ' పిలుపు విని - కంచం ముందు కూర్చున్నాను. ఆ రోజు అన్నం లోకి పప్పూ, బీరకాయ కూర - దోసకాయ పచ్చడీ! అప్పడాలూ.... వడియాలూ వేచవద్దని ముందే చెప్పేశాను!

అన్నం - పప్పూ కలుపుతూంటే - అందులో నల్లగా... తరకలు - తరకలుగా వస్తోంది. బహుశా తోట కూర పప్పులో పోపు వేసి ఉంటుందనుకొని నోట్లో పెట్టుకున్నాను. ఇంకేముంది? మాడు వాసన! అవి మాడు పెచ్చులు - తోట కూర కాదు! వెంటనే ఉమ్మేసి అది ప్రక్కన పెట్టి అన్నంలోకి కూర కలిపే సరికి - రెండూ కలిసి - జావకారిపోయి.... గంగ - యమున లయాయి! నాలుకతో చప్పరించి తినవలసి వచ్చింది! దంతాలకు పని లేదు - బ్రతికాను!

ఆ సాయంత్రం అలా 'హౌరా' స్టేషను వరకూ వెళ్లి తిరిగి వచ్చేసరికి రాత్రి తొమ్మిదయింది. వంటింట్లో మా వాడూ భార్యా సరాగాలు! తీరా చూస్తే పూరీలు కాబోలు వేయిస్తున్నారు. ఈ పూట పరవాలేదనుకున్నాను. కానీ - నన్ను రోజూ వేధిస్తున్న సమస్య ఏమంటే - మా వాడికి అసలే వంట రాదు కదా- వీడు - ఆ 'సుక్కూ'కు ఏం సూచనలిచ్చి - కొంప ముంచుతున్నాడో అని భయం!

ఇద్దరూ కలిసి - కంచాలు పెట్టారు. ప్రక్కనే చిన్న - చిన్న స్టీలు గిన్నెలు వేశారు. కంచంలో పూరీలు వడ్డిస్తూంటే.... డప్పులు మ్రోగినట్లు - ఢప్ - ఢప్ - మని పడుతున్నాయి. స్టీలు గిన్నెల్లో కూర 'పోసింది!' ఆపూరీలు 'సుక్కూ' స్పెషల్‌గా



### కవ్వించే కరీనా

'కరీనా' నవ్విస్తుంది, కవ్విస్తుంది. కరీనాతో పనిచేయడం హాయిగా ఉంటుంది. టైము తెలీదు. ఆడుతూ పాడుతూ పనిచేస్తుంటే అలసట తెలీదు. అందుకే కరీనాతో పనిచేయడమంటే రాత్రీపగలూ ఏవీ అడ్డురావు. అలాగని కరీనాతో నాకు లింకు పెట్టకండి. ఒకవేళ అలాంటి ఫీలింగుంటే కరీనా గురించి ఇలా మాట్లాడనుగా! అంటున్నాడు తుషార్.

చేసిందట! 'ఆలూ - సరాతా' విన్నాను - తిన్నాను కూడా - కానీ - ఇవి 'ఆలూ - పూరీలట! అవి నల్లగా మన వాళ్లు చేసే బెల్లం అరిసెల లాగ ఉన్నాయి. అవి చేతిలోకి తీసుకొని వంచితే - వంగవు, విరిస్తే - విరగవు! ఆహా! నిజంగా వీటిని - మన 'టూ - వీలర్స్,' - 'త్రీ - వీలర్స్'కి స్ప్రింగ్‌లుగా అమరిస్తే ఎంత 'లోడు' ఉన్నా పరవాలేదు....! గొప్ప సేల్సు! వాటిని మరి సాధించలేక - ఒక నమస్కారం చేసి - ఆ కూర - గిన్నెలో పోసినది - కొంత నాకి... పెరుగుతో తిని పడుకున్నాను.

ప్రొద్దుట ఆ తిండికీ.... రాత్రి - ఈ కాంబినేషన్‌కీ... నా కడుపులో రాత్రంతా.... 'హెడ్ ఆన్ - కొలీషన్'లు అవుతూనే ఉన్నాయి.




మర్నాడు ఉదయమే లేచి 'షాలిమార్'లో నున్న నా స్నేహితుడి ఇంటికి బయలుదేరాను. ఆ పూటకు వాడింట్లోనే 'వారం' చెప్పుకుందామనుకున్నాను. తీరా వెళ్లేసరికి - ఇంటికి తాళం! వాడు కుటుంబంతో ఎవరిదో పెళ్లికి హైదరాబాదు వెళ్లేడట. 'హా' హతవిధీ! అనుకుని ఇంటి ముఖం పట్టాను.

ఇంటికి చేరే సరికి మా వాడు ఇంట్లోనే ఉన్నాడు. ఏదో కారణంగా వాళ్ల కంపెనీకి శలవు ఇచ్చేశారుట. వంటింట్లో - వాడూ, భార్యా సంయుక్తంగా వంటలో నిమగ్నమై ఉన్నారు! మళ్లీ ఏం కొంప మునుగుతుందో - అనుమానమే!

నన్ను చూస్తూనే మావాడు చేటంత ముఖంతో - "వచ్చేసేవా - మామయ్యా? - నువ్వు మీ ఫ్రెండ్ ఇంట్లో ఎక్కడ ఉండి పోతావో అని భయపడ్డాం అనుకో!" అన్నాడు.

"అంత అదృష్టం కూడా నా?" అని స్వగతంలో అనుకుని జరిగిన సంగతి చెప్పాను.

"మామయ్యా! ఇవాళ స్పెషల్ వంట! - ఇది బెంగాల్ కదా - అందుకు బెంగాలీ వంటకం చేయించాను. నీకే తెలుస్తుంది" అన్నాడు మహదానందంగా.

రోజూ స్పెషల్ వంటలేనురా - నాయనా! అనుకున్నాను మనసులో వంటకం (స్పెషల్) గిన్నెలోంచి గరిటె ద్వారా... కంచాలలోకి.... వేడి ఆవిర్లుతో ఉరుకుతున్నాది... దూకుతున్నాది! నాకు భయం వేసింది. ఇదేదో బ్రహ్మపుత్ర వరదల్లాగ.... నయాగరా.... జలపాతం లాగ.... గుండెలో దడ పుట్టిస్తోంది!

మా వాడు నా వైపు చూస్తూ - "ఇది కిచిడీ మావయ్యా! ఇవి దుర్గా పూజల రోజులు కదా! అందుకు ఇవాల్టికి కిచిడీ వండించాను - బాగుందా? చేయపెట్టకు చురుకుతుంది" అన్నాడు.

ఆ అనుభవం మొదటి రోజే అయింది. ఇవాల్టికి ఇదే గతన్నమాట! అనుకున్నాను. మా వాణ్ని ఆట పట్టించాలని.

"అదేమిట్రా? 'కిచిడీ' అంటున్నావు.... ఇది కంచాల్లో పోస్తారా.... ఎవరైనా? దొప్పల్లోనో, గిన్నెలలోనో పొయ్యాలి కానీ!" అన్నాను - వస్తున్న నవ్వు ఆపుకుంటూ.

వాడికి అర్థం కాక గాభరాగా.... "అవునవును! ఆ స్టీలు గిన్నెలు పట్రావే సుక్కూ?" అన్నాడు. నాకు నవ్వు ఆగింది కాదు. ఫకాల్న నవ్వేశాను.

భగవద్గీతలో అన్నట్లు "....పచామ్యన్నం..... చతుర్విధమ్!" అన్నది తలపు కొచ్చింది.